షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 26 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# సమస్యల వలయంలో కాడ్ల్ ర్ గ్రామం

గ్రామ సర్పంచ్ పదవి కాలం ముగిసిన నాటి నుండి గ్రామంలో సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్నాయి

పంచాయతీ అధికారులు నిధులు లేవు అని కుంటి సాకుతో పాలనను గాలికి వదిలేశారు

మురికి కాలువలలో దోమలు పెరిగి ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారు

**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి అక్టోబరు 25**

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని కాడ్ల్ ర్. గ్రామం సమస్యల వలయంలో చిక్కుకుంది. గ్రామంలో పారిశుద్ధ్య లోపం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్న అధికారులు మాత్రం అటువైపు చూసిన దాఖలాలు లేవు. తాగు నీటి సమస్యతో ప్రజలు తల్లడిల్లుతున్న గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం వాళ్ల కేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిసిన నాటినుండి గ్రామంలో సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్నాయి. సర్పంచ్ పదవి కాలం ముగిసిన తర్వాత ఉన్నతాధికారులు గ్రామానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు. కానీ ప్రత్యేక అధికారి గ్రామం వైపు చూసిన సందర్భాలే కరువయ్యాయి. గ్రామంలో మురికి కాలువల పూడికతీత లోపం వల్ల మురికి కాలువలు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్నాయి. దీంతో మురికి కాలువలలో దోమలు పెరిగి ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారని స్థానికులు వాపోయారు.





గ్రామపంచాయతీ అధికారులు నిధులు లేవు అని కుంటి సాకుతో పాలనను గాలికి వదిలేసారు. గ్రామంలో చాలీ చాలక వస్తున్న మిషన్ భగీరథ నీళ్లకు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న,అధికారులు తమకేమీ పట్టనట్టుగా ఉండటంతో అధికారులు వ్యవహరిస్తున్న



తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్యం తాగు నీటి సమస్యలపై దృష్టి పెట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

- హైడ్రా కూల్చివేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా నిలపడమే లక్ష్యమని వ్యాఖ్య
- యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు వెల్లడి



## ఈ నెల చివరికి ఎల్‌ఏసీ వద్ద పెట్రోలింగ్ పునరుద్ధరణ!



- ఎల్‌ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని రెండు దేశాలు అంగీకారం కుదుర్చుకున్నాయి.
- తూర్పు లఢక్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్ , డెప్సాన్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నాయి.
- చైనాను ఎదుర్కొనేందుకు డోక్లామ్ తరహాలో భారత్ వ్యూహాలను సిద్ధం

## మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణం

- ఇంతకంటే కాస్ట్‌లీ ప్రాజెక్టు.. కాస్ట్ లీ స్కామ్ ఎక్కడా లేదేమో
- మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్ ఐ బీజేపీ
- మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలన్న బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం



**హైదరాబాద్**

మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్సేనని మండిపడ్డారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొంతన లేకుండా - మిగతా3లో

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- రేపు మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన



**గోదావరిఖని**

దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో - మిగతా3లో



## భారతీయ ఉద్యోగులకు జర్మనీ గుడ్ న్యూస్

- భారీగా పెంచిన వీసాల జారీ సంఖ్య
- రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్
- వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని నిర్ణయం
- ఈ నిర్ణయం జర్మనీ వృద్ధికి దోహదపడుతుంది
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



## మోదీ ప్రభుత్వం శుభవార్త

- ముద్ర లోన్ ఇక రెండింతలు!
- పీఎంఎంవై కింద ఇప్పటి వరకు రూ.10 లక్షల రుణం
- రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ ప్రకటన
- బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల ద్వారా ముద్ర రుణాలు




## కాలాంతకులు!

- బాంబు ఉందంటూ 169 ఫేక్ కాల్స్..
- విమానాలతో ఆటాడుకుంటున్న ఆకతాయిలు
- అంతర్జాతీయ మార్గాల్లో నడిచే విమానాలకు ఈ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి.
- ఈ ఫేక్ కాల్స్‌ను సీరియస్‌గా తీసుకున్న కేంద్ర పౌరవిమానయాన శాఖ
- నిందితులను కచ్చితంగా పట్టుకొని శిక్షిస్తామని హెచ్చరించిన ఈ బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు
- తాజాగా శంషాబాద్ నుంచి చండీగఢ్ వెళుతున్న విమానానికి కూడా బాంబు బెదిరింపు

# త్రిబుల్ ఐటీ విద్యార్థులకు అండగా ఉంటాం

– హైకోర్టు న్యాయ వాది తక్కురి చందన

**షణ్ముఖ వెలుగు నిర్మల్ బాసర ప్రతినిధి అక్టోబరు 25:** – బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో సర్టిఫికెట్లు ఇవ్వని వైనం పై హైకోర్టులో ఉచితంగా న్యాయ సహాయం చేసి విద్యార్థుల అండగా నిలిచిన నిర్మల్ కు చెందిన హైకోర్టు న్యాయవాది తక్కురి చందన న్యాయ సహాయం పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బాసర ట్రిపుల్ ఐటీ లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. అయితే గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ సక్రమంగా విడుదల చేయటం లేదు. దీంతో ట్రిపుల్ ఐటీ లో విద్యను పూర్తిచేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయక పోవటంతో విధ్యార్థుల కు ట్రిపుల్ ఐటీ యాజమాన్యం సర్టిఫికెట్లను ఇవ్వటం లేదు. దీంతో ప్రభుత్వమన్నా ఫీజు కట్టాలి, లేదా విద్యార్థి ఐనా కట్టాలని షరతు విధించడంతో విద్యను పూర్తి చేసిన విద్యార్థులు పై చదువుల కోరకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థి నల్లగొండ జిల్లాకు చెందిన సామల ఫణీ కుమార్ సర్టిఫికెట్ కోసం తాను పడుతున్న బాధను నిర్మల్ ప్రాంతానికి చెందిన హైకోర్టు న్యాయవాది తక్కురి చందనకు వివరించారు. ఆ న్యాయవాది ఉచితంగా న్యాయ సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో ఈనెల 22 విద్యార్థి తరపున హైకోర్టులో ట్రిపుల్ ఐటీపై కేసు వేశారు. గత రెండు రోజులుగా హైకోర్టులో వాదనలు జరిగాయి. శుక్రవారం హైకోర్టు విద్యార్థి సామల ఫణి కుమార్ కు సోమవారం వరకు సర్టిఫికెట్లు అందజేసి మంగళవారం కోర్టుకు తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో ఈ కేసును సమర్థవంతంగా వాదించి విద్యార్థికి అండగా నిలవటమే కాకుండా మీగితా విద్యార్థులకు ఊరట కలిగించడంలో సఫ్లికృతమైన న్యాయవాది చందన కృషి పై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ సందర్భంగా న్యాయవాది తక్కురి చందన శుక్రవారం రాత్రి ఫోన్ లో మాట్లాడుతూ తాను నిర్మల్ లో పుట్టి పెరిగానన్నారు. మన ప్రాంతంలో జరిగే అన్యాయాలపై ఎదిరించడానికి తన వంతు న్యాయం చేస్తానని తెలిపారు. ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులకు న్యాయ సహాయం చేయడానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రకటించారు. హైకోర్టులో ఇప్పటికే ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు రాజ్యాంగ బద్ద అంశాలు సివిల్ క్రిమినల్ కేసులతో



పాటు ఆయా కేసులలో వాదిస్తున్నాని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల తరపున తాను కేసు వాదించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పేదలకు న్యాయ సహాయం అందించడానికి ఎల్లప్పుడూ తన వంతుగా అండగా ఉంటానని స్పష్టం చేశారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్
# జాతీయ పురస్కారాన్ని అందుకున్న స్విమ్మర్ రాజు

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి అక్టోబరు 25:** గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై చేస్తున్న కృషికి గాను బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలానికి చెందిన కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం – 2024ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా స్వచ్ఛందంగా సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతా వాదులు వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి రక్తదానం చేస్తున్న వారికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి మదర్ థెరిస్సా సామాజిక అంశాలపై అవగాహన కలుస్తున్న యువకులకు స్వామి వివేకానంద విద్య అభివృద్ధి కోసం చిన్న పిల్లలను ప్రోత్సహిస్తున్న వారికి డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం దళిత గిరిజన చైతన్య పరిచే వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నదాతలకు డొక్కా సీతమ్మ ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణ కవులకు గుర్రం జాషువా సంగీత నేపథ్యంలో ఉన్నవారికి లతా మంగేష్కర్ లాంటి భారత దేశ మహానీయుల స్ఫూర్తితో జాతీయ పురస్కారం – 2024 ను ఐ.ఎం.ఎ హాల్ సత్తెనపల్లి పల్నాడు జిల్లా అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెల్ప్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ కంచర్ల బుల్లి బాబు ఆధ్వర్యంలో అందించారు. ఇందులో రక్తదానం పై సేవలందించిన





వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానా పురం మండలం రాగం పేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి – రమణి ల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ). గత 20 సంవత్సరాలుగా స్వయంగా నేను 36 సార్లు రక్తదానం చేయడం తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,645 మందికి ఉచితంగా రక్తం అందించడం 5 రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం దీనితోపాటు అన్నదానం అవయవదానం విద్యాదానం హరిత హారం స్వచ్ఛభారత్ కరోనా ( కోవిడ్ – 19) కష్టకాలంలో ప్లాస్మా దానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ పురస్కారానికి ఎంపిక చేసి పురస్కారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సూపరింటెండెంట్ ఆఫ్ సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ పి.వి.పి అంజనీ కుమారి ఎన్.రామచంద్రరావు హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ కంచర్ల బుల్లి బాబు రమ్య మహాలక్ష్మి చేతుల మీదుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం – 2024 " ను స్విమ్మర్ రాజు అందుకున్నారు. ఈ పురస్కారాన్ని రక్త దాతలందరికీ అంకితం చేస్తున్నాను. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు నా యొక్క గురువులకు వరంగల్ పోలీస్ శాఖ వారికి రక్తదాతలకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన స్విమ్మర్ రాజు తెలిపారు.


## హత్యచారానికి గురైన పాప కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 25:** గత నాలుగు రోజుల కిందట బౌరంపేట్ వాసులు నాగరాజు దంపతుల 4 సంవత్సరాల కుమార్తె మీద అత్యాచారం గురవడం చాలా బాధాకరం. ఈ సంఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా ఈ రోజు రెయిన్ బో హాస్పిటల్ కు చేరుకొని పాప కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకు మనో ధైర్యం కల్పించి అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. అదేవిధంగా నిందితుడికి కఠినంగా శిక్ష పడేలా చేస్తానని తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి ఎన్ ఎం సి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,125 డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, మధుసూదన్ రెడ్డి , శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు , రహీం, కలీం, అజయ్, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా మరియు తదితరులు పాల్గొన్నారు .

## బీసీ సంఘర్షణ సమితి
## వరంగల్ జిల్లా అధ్యక్షులుగా మాధవ శంకర్

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 25:** బీసీ సంఘర్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నర్సంపేట నియోజకవర్గం లక్నేపల్లి గ్రామానికి చెందిన లింగాల మాధవశంకర్ (అడ్వకేట్ ) నియామకమయ్యారు. జిల్లా కన్వీనర్ గా బూరుగు జలంధర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాలడుగుల నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గా సబిందేర్ ప్రసాద్ లను నియమించారు. జాతీయ అధ్యక్షులు వి జి ఆర్ నారగోని ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజ మొగిలి ఈమేరకు జిల్లా కమిటిని ప్రకటించారు. బీసీ సంఘర్షణ సమితి ఆశయాలకు నియమాలకు అనుగుణంగా బహుజనుల రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని రాష్ట్ర జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చారు.



## వన మహోత్సవ కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 25** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ ఆదేశాలతో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు మున్సిపల్ కమిషనర్ మోహన్ కలిసి నేషనల్ హైవే డివైడర్ మధ్యలో 100 కు పైగా ఫినాస్తిన్ మొక్కలు నాటారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నేషనల్ హైవే నూతన డివైడర్ పైన 100 ఫినాస్తిన్ మొక్కలు నర్సరీ నుండి తెప్పించి నాటడం జరిగిందని డివైడర్ మధ్యలో పూల మొక్కలు ఏర్పాటు చేస్తామని తెలిపారు ప్రతి ఇంటి వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని మొక్కలను కాపాడినచో అవి



మనకు ఆక్సిజన్ ఇస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 4, వ 6 వ ఆ వార్డు కౌన్సిలర్ లు అంగడి పురుషోత్తం బంగారు కాళ్ళ కిషోర్ డి ఈ నాగేశ్వరరావు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ విజయ్ నిజాం అశోక్ నరేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా ఎస్పీ జానకి షర్మిల

షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి అక్టోబరు 25

పోలీసు అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు.



పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్మల్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్మల్ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరులు సమాజం కోసం దేశం కోసం రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం వారి త్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు రక్తదానం చేయడం అనేది సామాజిక సేవ కార్యక్రమం అని పేర్కొన్నారు అన్ని దానాల్లో కన్న రక్తదానం ఎంతో గొప్పదని కొనియాడారు తల సేమియా క్యాన్సర్ మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం ఎంతో అవసరమన్నారు ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు ఈ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేసిన డిఎస్పీ గంగా రెడ్డి సభ్యులను ప్రశంసించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు పానీయాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి ఇన్ స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్ రామ కృష్ణ నవీన్ కుమార్ ఆర్ఐ లు రామ్ నిరంజన్ రావు శేఖర్ ఎస్సైలు ఆర్.ఎస్సైలు పోలీస్ సిబంది మరియు రక్త దాన ఉత్సాహకులు పాల్గొన్నారు

## ఈ నెల 28 బీ.ఆర్ అంబేద్కర్
# రెండో సెమిస్టర్ పరీక్షలు

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 25:** డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ 140 భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28 వ తేదీ నుండి వచ్చే నెల 0 4 తేదీ వరకు రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య,స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ రఘునాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష లకు హాజరైన విద్యార్థులు తప్పనిసరి గా హాల్ టికెట్ తో పాటు ఐడి కార్డును వెంట తీసుకొని రావాలన్నారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినట్లు అయితే ఐదు సంవత్సరాల వరకు డిబార్ చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 7382929740 నెంబర్ కు సంప్ర దించాలని అన్నారు.

## నూతన విడిసి కమిటీ
## భవనం ను ప్రారంభించిన బాసర గ్రామస్థులు



**షణ్ముఖ వెలుగు నిర్మల్ బాసర ప్రతినిధి అక్టోబరు 25:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లో గ్రామ ప్రజలు అనుకున్నారు... ఒకటయ్యారు భవన నిర్మాణం సాధించుకున్నారు ముందడుగు వేసి నాలుగు స్తంభాలు గా నిల్చుండి ఒకే మాట ఒకే బాట మార్గంలో నడుస్తూ గతంలో ఉన్న అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ స్థలం వద్ద నూతన భవనాన్ని గ్రామ అభివృద్ధి కొరకై భవనాన్ని వినియోగించుకుంటున్నారు. వేకువ జామున వేద మంత్రోచ్చారణాల మధ్య ఆలయ అర్చకులు శ్రీ సరస్వతి మహాలక్ష్మి, మహాకాళి గణపతి శ్రీ సత్యనారాయణ వ్రత పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు గృహప్రవేశం చేశారు. అనంతరం విడిసి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అన్నదాన వితరణ చేశారు. బాసర మండల కేంద్రంలో కుల మతాలకు అతీతంగా అందరూ ఒకటై గ్రామ అభివృద్ధి భవన కమిటీ నిర్మాణాన్ని సాధించి గ్రామ ప్రజలు నూతన విడిసి భవనం ను ప్రారంభించుకున్నారు. గ్రామ అభివృద్ధి కొరకై ఎన్ని సమస్యలు ఉన్నా అందరి సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకుని రాజీ మార్గం తో ముందుకెళ్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటామని గ్రామ కమిటీ సంఘం నిర్వాహకులు భరోసా కల్పిస్తున్నారు. బాసర గ్రామంలో మొత్తం 27 కులాలు ఉన్న గ్రామంలో ఒక కుల సంఘం నుండి ఇద్దరిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసుకొని విడీసీ కమిటీ గా ఏర్పడ్డారు. ఈ కమిటీ ప్రతి సంవత్సరం ఒకసారి కొనసాగుతుందని వీడిసి అధ్యక్షుడు కిష్టా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు విడిసి కమిటీ సభ్యులు అందరు కలిసి బాసర మీడియా పిఆర్ఓ నర్సూరి భీం రావు ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పుస్తక పఠనం తో విజ్ఞానం పెంపుదల

– ఎంపీడీవో శివకుమార్

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 25:** పుస్తక పఠనం తోనే విజ్ఞానం పెంపొందించుకోవచ్చని ముధోల్ ఎంపీడీవో శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి రమణా రెడ్డితో కలిసి ఆదర్శ గ్రంథాలయాన్ని ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రూమ్ టు రేడ్ ఇండియా సం స్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో 19 గ్రంథాలయాలను ఏర్పా టు చేశారన్నారు. గ్రంథాలయంలో కలర్ ఫుల్ గా పెయింటింగ్స్ విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా టేబుల్స్ కార్పొరేట్ పుస్తకాలు మార్చు కోవడానికి ర్యాక్స్ విద్యార్థులు గీసిన చిత్రాలు రాసిన కథలు ప్రదర్శించడా నికి పిన్ బోర్డ్స్ తదితర సౌకర్యాలను అమర్చడం అభినందనీయమని ఎంపీ డీవో అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థుల్లో నైపు ణ్యాలను పెంపొందించాలని పేర్కొన్నా రు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించే విధం గా కృషి చేయాలని ఎంఈఓ ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో రూమ్ టు రేట్ కో ఆర్డినేటర్ మమత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రీధర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రు ఉపాధ్యాయుల తదితరులున్నారు



## ఖానా పురం మండలంలో మూడు వేలకు చేరిన బీజేపీ సభ్యత్వాల నమోదు

బీజేపీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 25:** నర్సంపేట నియోజకవర్గంలోని ఖానా పురం మండలంలో మూడు వేలకు చేరువలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు జరిగిందని భారతీయ జనతా పార్టీ ఖానా పురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో చురుకుగా సాగుతుందన్నారు. గత 10 సంవత్సరాల బీజేపీ పాలనలో సాగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఎప్పుడు లేని విధంగా ప్రజలలో చైతన్యం వచ్చిందన్నారు.దీంతో ఖానా పురం మండలంలో పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ఆన్ లైన్ ద్వారా బీజేపీ సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ నెల 30 వ తేది వరకు జరుగు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖానా పురం మండలంలో 20 గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారన్నారు. మండలంలో 4 నుంచి 5 గ్రామ పంచాయతీ సర్పంచులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలువబోతున్నారని మరొక ఆరు గ్రామాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే శక్తి గా మండలంలో భారతీయ జనతా పార్టీ బలపడిందని తెలిపారు.

## కొత్త శోభను సంతరించుకున్న నర్సంపేట ప్రెస్ క్లబ్






**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 25:** నర్సంపేట పట్టణంలోని ద్వారక పేట రోడ్ లో నూతనంగా ప్రెస్ క్లబ్ నిర్మించిన నూతన భవనం ప్రారంభించక పోయిన ఈ మధ్యకాలంలో ప్రభుత్వ కార్యాలయానికి భవనాన్ని కేటాయించబోతున్నారనే ఊహాగానాలు వినిపించాయి. వాటిని పటాపంచలు చేస్తూ అధికారులు రాజకీయ నేతల సహకారంతో గురువారం డివిజన్ ప్రెస్ క్లబ్ అని బోర్డు రాయించిన జర్నలిస్టులు. నేటి నుండి అపోహాలను పటాపంచలు చేస్తూ నూతన భవనం ప్రెస్ క్లబ్ గా కొనసాగనుంది. అధికారికంగా ప్రారంభించక పోయినా జర్నలిస్టులు ఆ భవనాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో డివిజన్ ప్రెస్ క్లబ్ భవనం గా రాయించడం జరిగింది. ఈ భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ బిల్లులు పెండింగ్ ఉండగా భవన నిర్మాణం పూర్తి కాలేదు. భవన నిర్మాణం పూర్తి చేసి కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించి ప్రెస్ క్లబ్ పేరు మీద జర్నలిస్టులకు అప్పజెప్పాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని జర్నలిస్టులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రెస్ క్లబ్ పేరిట భవనం రాయడం చాలా సంతోషకరమని డివిజన్ జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సహకరించిన నర్సంపేట ప్రజా ప్రతినిధి లకు వివిధ రాజకీయ చైర్మన్ లకు ప్రముఖులకు అధికారులకు అనధికారులకు ప్రతి మంచి హృదయ వ్యక్తులకు.. జర్నలిస్టుల తరపున అందరికీ పేరు పేరునా హృదయపూర్వక వందనాలు తెలిపారు.

## బీసీ సంఘర్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా మాధవ శంకర్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 25:** బీసీ సంఘర్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నర్సంపేట నియోజకవర్గం లక్నేపల్లి గ్రామానికి చెందిన లింగాల మాధవశంకర్ (అడ్వకేట్ ) నియామకమయ్యారు. జిల్లా కన్వీనర్ గా బూరుగు జలంధర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాలడుగుల నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గా సబిందేర్ ప్రసాద్ లను నియమించారు. జాతీయ అధ్యక్షులు వి జి ఆర్ నారగోని ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజ మొగిలి ఈమేరకు జిల్లా కమిటిని ప్రకటించారు. బీసీ సంఘర్షణ సమితి ఆశయాలకు నియమాలకు అనుగుణంగా బహుజనుల రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని రాష్ట్ర జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చారు.

# 18 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేశాం





ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 25:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు 18 వేల కోట్ల రుణమాఫీ చేశామని మిగతా రైతులందరికీ రుణమాఫీ చేస్తామని అన్నారు. మండల కేంద్రంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా అంతడుపుల పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ గా ఇట్టెది నారాయణ రెడ్డి డైరెక్టర్లుగా నైనేని రాజేందర్ గురిజాల గంగారెడ్డి బద్దం రాధ సుధాకర్ రెడ్డి నల్ల శ్రీనివాస్ నూతి పెళ్ళి రాజం నిమ్మల భూమా రెడ్డి బొల్లం ఆకాంక్ష రఘు భూక్యా వాసు రాం చిలివేరి రాములు జమాలుద్దీన్ చౌదరపు శ్రీనివాస్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో పాటు మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవ్వరడ్డొచ్చినా మూసి ప్రక్షాళన ఆగదు

-తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

మానాయకుంటలో 27 న జరిగే మూసి పునర్జీవన సభను విజయవంతం చేయండి ఎమ్మెల్యే సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 25:** మూసీ నదిని శుద్ధి చేసి మూసి పరివాహక ప్రాంత ప్రజలకు కాలుష్యం నుండి విముక్తి కలిగించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు. ఎవరు అడ్డొచ్చినా మూసీ నది ప్రక్షాళన ఆగదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డ గూడూరు మండల పరిధిలో మానాయి కుంట గ్రామంలో ఆదివారం 27 న జరగనున్న తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మూసి పునర్జీవన కొరకై సమావేశ సభ ప్రాంగణ స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సామేలు పరిశీలించారు.

ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. మూసి ప్రక్షాళన కోసం గత ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు కేటాయించి దాని కోసం మూసి రివర్ కార్పొరేషన్ సంస్థని ఏర్పాటు చేసి కాలక్షేపం చేసిందన్నారు. మూసీ నదిని శుద్ధిచేసి పునర్జీవనం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు, మూసి పరిసర పరివాహక ప్రాంత ప్రజలకు మూసీ నది ప్రవాహంతో వేలాది ఎకరాల పంట పండుతుందన్నారు. వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని రానున్న మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచడమే తన ప్రధాన లక్ష్యమన్నారు నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 310 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు అడ్డ గూడూరు మండలంలో ఐటిఐ కాలేజీ 50 ఎకరాలలో పతంజలి ఫ్యాక్టరీ నిర్మించబోతున్నామని అన్నారు. శాలి గౌరారం మోత్కూరు అడ్డ గూడూరు మండలాల పరిసరాల రైతులు ఈనెల 27 న జరిగే మూసి పునరుజ్జీవన సమావేశానికి పదివేల మందితో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ఇటికాల చిరంజీవి వల్లంబట్ల రవీందర్ బొమ్మగాని లక్ష్మయ్య కొమ్ము సత్యనారాయణ నిమ్మని గోటి జోజి పాశం సత్యనారాయణ గూడెపు పాండు బాలెంల సైదులు బాలంల విద్యాసాగర్ కడారి రమేష్ బాలెంల సురేష్ గూడెపు బాబు నర్సిరెడ్డి గంగరాజు గంగయ్య శ్రీను వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి..







**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి అక్టోబరు 25:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామ శివారులో ఉన్న స్థానిక ఓ వైన్ షాపు ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో బండ లింగా పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా వెల్లుల్ల గ్రామానికి చెందిన దగ్గుల స్వామి(45)తీవ్రంగా గాయపడటంతో మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం నిజామాబాద్ తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో దగ్గుల స్వామి మృతి చెందాడు స్థానికుల సమాచారం మేరకు మెట్ పల్లి సీఐ ఏ.నిరంజన్ రెడ్డి ఎస్సై రాజు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రైతు భరోసా లేదు.. రుణ మాఫీ పుర్తి స్దాయిలో కాదు- ఆరె రమేష్



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి అక్టోబరు 25:** రైతు భరోసా లేదు.. రుణ మాఫీ పుర్తి స్థాయిలో కావటం లేదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు అరె రమేష్ అన్నారు. శుక్రవారం ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి గ్రామంలో మాట్లాడుతు వానాకాలం పంట సీజన్ కు రావలసిన రైతు బంధు కు పూర్తిగా ఎగనామం పెట్టి లక్షలాది మంది రైతుల నోట్లో కాంగ్రెస్ మట్టి కొట్టిందని రేపు మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు. రైతు భరోసా కు డబ్బులు లేకపోవటం తోనే సబ్ కమిటీ అంటూ మొదలు పెట్టారని, కేసీఅర్ పదివేలు ముష్టి వేస్తున్నాడని...కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎకరానికి 15 వేలు రూపాయలు ఇస్తామని ఇప్పుడు పేదల కడుపు కొట్టి రూ. లక్షా వేల కోట్లతో మూసీ సుందరీకరణ కు డబ్బులుంటాయా? మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్ధాలు, మోసాలు తో రైతులను దగా చేశారని. కాంగ్రెస్ మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారని. రైతులతో చెలగాటమాడితే విడిచిపెట్టే ప్రసక్తి లేదన్నారు. రుణ మాఫీ మోసం చాలదన్నట్లు..ఇప్పుడు రైతు భరోసా లోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడిసాయం ఇవ్వాల్సిందే. రాష్ట్రం లోని రైతులందరికీ ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణ మాఫీ చేసి,రైతు భరోసా ఇచ్చే వరకు పోరాడుతామని అన్నారు

## దుండిగల్ లో జర్నలిస్టును బెదిరించిన

# కల్లు కంపౌండ్ నిర్వాహకులు పై కేసు నమోదు










మున్సిపాలిటీ స్థలంలో కల్లు కాంపౌండ్ ఏర్పాటు పై వార్త రాస్తే విలేఖరి కి బెదిరింపులు

మేడ్చల్ డిసిపి ని కలిసిన జర్నలిస్టు సంఘం

విలేకరి ఫిర్యాదు మేరకు కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై కేసు నమోదు

కల్లు కాంపౌండ్ స్థలంలో మున్సిపల్ బోర్డు ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 25:** మున్సిపాలిటీ స్థలంలో కల్లు కాంపౌండ్ ఏర్పాటు పై వార్తలు రాస్తే జర్నలిస్టును బెదిరించిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ లో మున్సిపాలిటీ స్థలంలో వ్యాపారస్థులు కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్నారు అంటూ ఈనెల 22వ తేదీన మన తెలంగాణ లో దుండిగల్ మున్సిపాలిటీ లో ఘరానా దోపిడీ అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు కల్లు కాంపౌండ్ వద్ద మున్సిపల్ స్థలం అంటూ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు కల్లు కాంపౌండ్ పై చర్యలకు సిద్ధమయ్యారు. ఈ సమాచారం అందుకున్న కల్లు కాంపౌండ్ నిర్వాహకులు దుండిగల్ కు చెందిన లద్ధి పీర్ల బిక్షపతి గౌడ్ ఆయన సోదరుడు లధి పీర్ల నర్సింగ్ రావు గౌడ్ లు వార్త రాసినందుకు వర్కింగ్ జర్నలిస్ట్ కు బుధవారం ఫోన్ చేశారు. కల్లు కాంపౌండ్ పై వార్త ఎందుకు రాసావు అంటూ ఫోన్ లో దౌర్జన్యం ప్రదర్శిస్తూ మేం చూపించినవి కూడా రాస్తావా?? ఇక్కడికి రా దమ్ముంటే వచ్చి మేం చెప్పినవి కూడా రాయి, చాలా కబ్జాలు జరుగుతున్నాయి రా రా అంటూ బూతు పురాణం మొదలుపెట్టారు, నువ్వు ఇక్కడికి వస్తావా లేక మమ్మల్ని రమ్మంటావా అంటూ మన తెలంగాణ విలేకరిని అసభ్య పదుజాలంతో దూషిస్తూ, నీ అంతు చూస్తాం అంటూ కల్లు కాంపౌండ్ నిర్వాహకులు రెచ్చి పోయారు. ఈ ఘటనపై కుత్బుల్లాపూర్ జర్నలిస్టుల సంఘం స్పందించి సమాజ శ్రేయస్సుకు కోసం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు వార్తలు రాస్తే జర్నలిస్టు ను ఇలా బెదిరించడం పై మండిపడ్డారు. జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డిని కలిసి జర్నలిస్టులపై బెదిరింపులను అరికట్టాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సోదరులు డిసిపి కోటిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన డిసిపి కోటిరెడ్డి జర్నలిస్టును బెదిరించిన ఆడియోని విని వెంటనే స్పందించారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ డివిజన్ ఏసిపి దుండిగల్ సీఐ సతీష్ లను ఆదేశించారు. బాధిత జర్నలిస్టు కే రాజు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన దుండిగల్ పోలీసులు బెదిరింపులకు పాల్పడిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులు ఎల్ బిక్షపతి గౌడ్, ఎల్ నర్సింగరావు గౌడ్ లపై క్రైమ్ నెంబర్ 879/2024 పై బి.ఎన్.ఎస్ ఆక్ట్ ప్రకారం సెక్షన్ 351 (2) 352 ల కింద కేసు నమోదు చేసినట్లు దుండిగల్ సీఐ సతీష్ తెలిపారు.

సమాజంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టుల పై బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని చట్టం తన పని తను చేసుకుపోతుందని సిఐ వెల్లడించారు.

## నడవలేక అధ్వాన్నంగా

# పూసల గోదాం టు పెద్దమ్మ గుడి కాలనీ రోడ్డు







– అయ్యా మేయర్,కమిషనర్ మా రోడ్డు పరిస్థితి చూడండి.

– మీ ఇంటి ముందు రోడ్లు ఇలానే ఉన్నాయా అంటూ కాలనీ వాసులు ఆందోళన

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 25:** ఈ రోడ్డు ను చూస్తే ఏదో మారు మూల గ్రామానికి వెళుతున్నట్టు అనిపిస్తుంది అంటూ ప్రజా ప్రతినిధుల మీద అధికారుల మీద మండిపడుతున్న కాలనీ వాసులు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం లోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రెండవ డివిజన్ చెంగిచెర్ల లోని పూసల గోదాం నుంచి పెద్దమ్మ గుడి కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు ను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, ఓట్ల సమయానికి మాత్రమే కనపడే ప్రజా ప్రతినిధులపై మున్సిపల్ అధికారులపై మండిపడుతున్న కాలనీవాసులు. మారుమూల గ్రామాల్లో కూడా ఇలాంటి రోడ్లు ఉండవని మరి మాకెందుకు ఈ పరిస్థితి అని, మేము టాక్సీలు కడతలేమా లేదంటే ఓట్ల టైంలో ఓట్లు వేస్త లేమా మాకు రోడ్డు ఎందుకు వేస్త లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేయర్ కార్పొరేటర్, కమిషనర్ ఇండ్ల ముందు రోడ్లు ఇలానే ఉన్నాయా..? ఈ గుంతల రోడ్డులో కింద పడుతూ లేస్తూ నరకయాతన అనుభవిస్తున్నామని అంటున్నారు. ఇప్పటికైనా మేయర్,స్థానిక కార్పొరేటర్ మున్సిపల్ కమిషనర్ మా కాలనీని సందర్శించి మా రోడ్డు పరిస్థితి చూసి మాకు కొత్త రోడ్డు వేయాలని కోరుతున్న కాలనీవాసులు.

# పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి అక్టోబరు 25** పోలీసు అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్మల్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్మల్ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరులు సమాజం కోసం దేశం కోసం రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం వారి త్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు రక్తదానం చేయడం అనేది సామాజిక సేవ కార్యక్రమం అని పేర్కొన్నారు అన్ని దానాల్లో కన్న రక్తదానం ఎంతో గొప్పదని కొనియాడారు తల సేమియా క్యాన్సర్ మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం ఎంతో అవసరమన్నారు ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు ఈ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేసిన డిఎస్పీ గంగా రెడ్డి సభ్యులను ప్రశంసించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు పానీయాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి ఇన్ స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్ రామ కృష్ణ నవీన్ కుమార్ ఆర్ఐ లు రామ్ నిరంజన్ రావు శేఖర్ ఎస్సైలు ఆర్.ఎస్సైలు పోలీస్ సిబంది మరియు రక్త దాన ఉత్సాహకులు పాల్గొన్నారు




## డిసెంబర్ నాటికి హైడ్రోజన్ ట్రైన్స్

**బెంగళూరు :** భారతలో రైల్వే వ్యవస్థ ప్రపంచంలో ఐదో స్థానంలో ఉంది. అతిపెద్ద రైల్వే వ్యవస్థ శతాబ్దాల క్రితమే భారత్‌లో ఏర్పడింది. బ్రిటిష్ పాలనలోనే రైలు మార్గాల నిర్మాణం జరిగింది. విస్తరణ, ఆధునికీకరణతో కొత్త పుంతలు తొక్కుతోంది.మారుతున్న కాలానికి అనుగుణంగా భారత రైల్వే కూడా మార్పులు చేస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు రైళ్లను, ట్రాక్‌ను ఆధునికీకరిస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల సెమీ స్పీడ్ రైళ్లను ప్రారంభించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన వందే భారత్ రైళ్లను పట్టాలెక్కించింది. వీటితో దేశంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం బాగా తగ్గింది. తాజాగా మరో అద్భుతమైన ప్రాజెక్టుకు భారత రైల్వే సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది చివరి నాటికి తొలి హైడ్రోజన్ రైలును పట్టాలెక్కించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ రైలును హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ వరకు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసింది. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ప్రోగ్రాంలో భాగంగా దశల వారీగా 35 హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ క్రమంలో జర్మనీకి చెందిన టీయూవీ? ఎస్‌యూడీ సంస్థ రైతు భద్రతకు సంబంధించిన సేఫ్టీ ఆడిట్ నిర్వహించేందుకు సిద్ధమైంది. హైడ్రోజన్ రైలును పట్టాలు ఎక్కించేందుకు భారత రైల్వ భారీగా ఖర్చు చేస్తోంది. ఒక్కో యూనిట్‌కు రూ.10 కోట్లకుపైగా ఖర్చవుతుందని సమాచా రం. ఒక్కో రైలుకు సుమారు రూ.80 కోట్ల వరకు ఖర్చవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దీని గ్రాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సిద్ధం చేయడానికి రూ.70 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే సిస్టమ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ బ్యాటరీ, రెండు ఇంధన యూనిట్లను విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. మొదటి రైలు నమూనాను హరాయనాలోని 89 కిలోమీటర్ల జింద్?సోనిపట్ మార్గంలో పరీక్షిస్తున్నారు. ప్రస్తుతం చెన్నైలోని ఇంటిగ్రల్ కోట్ ఫ్యాక్టరీలో ఇంటిగ్రేషన్ పనులు జరుగుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నాలుగు దేశాల్లో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు ఉండగా, భారత్ ఈ జాబితాలో ఐదో దేశంగా చేరనుంది. ఫ్రెంచ్ కంపెనీ తొలిసారిగా హైడ్రోజన్ రైలును సిద్ధం చేసింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ వెంకటేశ్వర్లు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 25:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం రోజున జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తరగతి గదులు తనిఖీ చేస్తూ పిల్లలతో కలిసి ముచ్చటించి కళాశాల వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ వాటి గురించి వివరించారు. భవిష్యత్తులో మీరు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం సంపాదించాలన్న కమ్యూనికేషన్స్ స్కిల్స్ తప్పనిసరిగా ఉండాలని, అదే విధంగా కళాశాలకు రెగ్యులర్ గా వచ్చి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తెలియజేశారు అనంతరం ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ అధ్యక్షతన కళాశాల బృందంతో సమావేశమై అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ఈ విద్యా సంవత్సరం సిలబస్ తొందరగా పూర్తి చేసి ప్రాక్టికల్స్ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సూచించారు

## బోడుప్పల్ ఐదవ పదిహేడు డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


– సుమారు 66.50లక్షల నిధులతో డ్రైనేజీ సిసి రోడ్డు పనులు.

– ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మేయర్ అజయ్ కార్పొరేటర్లు పోగుల నర్సింహా రెడ్డి,సింగిరెడ్డి పద్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 25:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ, పదిహేడవ డివిజన్లలో సుమారు 66.50 లక్షల నిధులతో డ్రైనేజీ,సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదిహేడవ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి, ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా మున్సిపల్ అధికారులు డివిజన్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 25:** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక రానున్న నేపథ్యంలో విద్యార్థులు నిరుద్యోగులు టీచర్లు లెక్చరర్లు అడ్వకేట్ లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని డి. రాజారామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మెట్ పల్లి కోర్టు లోని బార్ అసోసియేషన్ లో న్యాయవాదుల తో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన న్యాయవాదులు పట్టభద్రులు ఎమ్మెల్సీ కోసం పెద్ద ఎత్తున ఓటరు నమోదు కార్యక్రమం జరిగేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నో త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ ఇవాళ ఆగమైపోయే పరిస్థితి వచ్చిందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యావంతులు మేధావులైన పౌర సమాజంపై ఉందని అన్నారు. నిరంతరం ప్రజల తరపున కొట్లాడి ప్రశ్నించే గొంతుకని చట్టసభల్లో కి పంపాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న సాహితీ డిగ్రీ కళాశాల, జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపకులను కలుసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగేలా కృషి చేయాలని కోరారు. నవంబర్ 6న ఓటరు నమోదు కార్యక్రమం ముగుస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన అధ్యాపకులు చొరవ తీసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం దిగ్విజయం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆకుల ప్రవీణ్ కోరుట్ల రాజు మరో తేజ అంజయ్య, వంగ అశోక్ రవి కుమార్ నిఖిల్ మని తేజ తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com